నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వనపర్తి

గురువారం 23 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 23, 2023

MAHABUBNAGAR
NARAYANPET

పేజీలు : 12
PAGES





"58 ఏండ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ నాయకులు పాలమూరును ఆగమాగం చేసిండ్రు.. మనల్ని ఏడిపించారు.. ఉమ్మడి జిల్లాను ముంబయి బస్సులకు ఆలవాలం చేసిండ్రు.. మంచినీళ్లు ఇవ్వలే.. సాగునీరు ఇవ్వలే.. కరెంట్ ఇవ్వలే.. చేనేత కార్మికుల ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలు, వలసలకు అడ్డాగా మార్చిండ్రు.. హస్తం పార్టీ 58 ఏండ్ల పాలనలో ఇవి మన బతుకులు.. అటువంటి స్థాయి నుంచి నేడు ప్రగతికి కేరాఫ్‌గా మారే స్థాయికి ఎదిగింది.. నాడు ఎట్లుండే.. నేడు ఎట్లయింది'.. అంటూ బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్, కోస్గి, పరిగిలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభల్లో ప్రగతి ప్రదాత మాట్లాడుతూ నాటి కాంగ్రెస్ పాలన తీరును ఎండగట్టారు. తెలంగాణ వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది.. ఇతర రాష్ట్రాల నుంచి రివర్స్ వలసలు ప్రారంభమయ్యాయన్నారు. కమిట్‌మెంట్ ఉన్న వ్యక్తి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అని, ఆయన పట్టుబట్టి మరీ ఐటీ టవర్, రూ.10 వేల కోట్లతో అమరరాజా ఫ్యాక్టరీని తీసుకొచ్చారని తెలిపారు.

*- మహబూబ్‌నగర్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# పాలమూరు ఎట్లుండే.. ఎట్లయింది

- 58 ఏండ్ల పాలనలో కరువు, వలసలకు కేరాఫ్‌గా మార్చిండ్రు
- ముంబయి బస్సులకు ఆలవాలం చేసిండ్రు
- తెలంగాణ రాష్ట్రం వచ్చాక రివర్స్ వలసలు షురూ..
- మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సహకారంతోనే రూ.10 వేల కోట్ల బ్యాటరీ ఫ్యాక్టరీ
- బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ కట్టబెట్టాలి
- ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

## మీ ఓటు.. ఐదేండ్ల భవిష్యత్తు

విలువైన ఆయుధం ఓటు.. రాబోయే ఐదేండ్ల భవిష్యత్‌ను, తలరాతను నిర్ణయించేది.. అందుకే సద్వినియోగం చేసుకోవాలి.. ఎలక్షన్లు రాగానే గాయ్.. గాయ్.. గత్తర గత్తర నేతలు పోటీ పడుతున్నారు. ఆ పార్టీ నుంచి ఈ పార్టీకి.. ఈ పార్టీ నుంచి ఇంకో పార్టీకి జంప్ అవుతున్నారు. రాత్రికి రాత్రికే టికెట్లు తెచ్చుకొని పోటీపడుతున్నారు. అందుకే రాయేదో.. రత్నమేదో గుర్తించాలి.. పార్టీ చరిత్ర తెలుసుకోవాలి.. మంచి వాళ్లకు ఓటేయాలి.. రైతులు, ప్రజల జీవన్మరణ సమస్య, తప్పటడుగు పడితే గోస పడుతాం.. అందుకే సరైనోళ్లను ఎన్నుకోవాలి..

- కేసీఆర్, ముఖ్యమంత్రి



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్


మహబూబ్‌నగర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన ప్రజానీకం

లోపలి పేజీల్లో..



మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు మహేశ్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి

## పట్వారీ వ్యవస్థ వద్దు
# ధరణి ముద్దు

- ధరణిని రద్దు చేస్తామంటూ కాంగ్రెస్ నేతల అక్కసు
- నోట్లో మట్టి కొట్టేందుకు ప్రణాళిక
- హస్తం పార్టీ నేతలను తరిమి కొడుతామంటూ రైతన్నల హెచ్చరిక

8లో..



# కరెంట్‌కు మొండిచెయ్యి

- మూడు గంటల కరెంట్ చాలంటూ టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు
- మండిపడుతున్న కర్షకలోకం
- 10 హెచ్‌పీ మోటర్లతో నిత్యం గండమే..
- కౌలుదారు కాలం పెడితే హక్కులు కోల్పోతామంటూ రైతన్నల ఆందోళన

వివరాలు 9లో..